భవిత

# దశలే... దిశలను శాసిస్తాయా..?

(గతవారం తరువాయి)

ఇందులో కూడా గమనించాల్సింది మరొకటి వుంది. కేవలం ముఖద్వారాన్నే కాకుండా, కొన్ని సార్లు కొందరిది చతుర్రస్త, దీర్ఘచతురస్రాకారాల్లో కాకుండా ఇల్లు రకరకాల ఆకారాలు త్రిభుజం, షడ్భుజి ఆకారం, గుండ్రం రకరకాల ఆకారాల్లో వుంటుంది. అది మంచిది కాదు. మరికొందరికి ఈశాన్యం మంచిదని దాన్ని పెంచుతున్నాం అంటుంటారు(అంటే ఆగ్నేయం తగ్గినట్లేగా?).

మరికొందరు గమనించుకుంటే వీధిశూలలు వంకర, ఎత్తుపల్లాలు, ఇలాంటి ఇబ్బందులు కూడా వుంటాయి.



అంటే దీన్ని బట్టి ఈశాన్యం ఏ లగ్నాలవాజురికి పడదో వారికి ఈశాన్యంలో మెట్లో, టాయిలెట్లో, వీధిశూలో, ఎత్తో, ఆకారం హెచ్చుతగ్గులు, తెగటమో, పెరగటమో, ముఖ ద్వారం ఇలా ఖచ్చితంగా వుంటుంది. అది గమనించి దాన్ని సరిచేసుకుకోకుండా మాకు సరియైన ఫలితాలు లేవంటే? జ్యోతిష్యులు ఏం చేస్తారు? వాస్తు సిద్ధాంతులు ఏం చెప్తారు?

అసలు మీ జాతకానికి (8 దిక్కులలో) ఏ దిక్కు మంచిది, ఏది కాదు అన్నది గ్రహించాలి. ఆ పడని దిక్కులో వుంటే మార్పుచేయడానికి ప్రయత్నించాలి. మీరు అనుకున్నది పొందగలిగే జాతకమే అయితే (అంటే ఆశించినది అందుకుగల రాత మీకు వుంటే) తప్పనిసరిగా దిశను సవరించుకోగలరు. దిశ బట్టి పరిసరాలు పాటించగలరు.



కొంత మందిని చూస్తే మేం మార్చలేమండీ ఆ సమస్యను అంటుంటారు (అంటే ఆ ద్వారాన్ని, ముఖాన్ని, హెచ్చు తగ్గులను దేన్నీ సరిచేయలేమని నిరాశగా చెప్తారు). మరి కొందరు యుద్ధప్రాతిపదికమీద మార్చేయగలరు. అంటే దాని అర్థం అందులోనే వుంది. సరియైన దశ నడుస్తుంటే వారు ఖచ్చితంగా దిశను.. అందలి సమస్యను సరిచేసుకోగలరు.

మీరు ఆశించిన ఫలితం (విద్య, వివాహం, ఉద్యోగం) ఏదైనా మీరు పొందగలరనటానికి ఇదే చక్కని ఉదాహరణ. ఆ యోగమే వుంటే ఎలాగైనా సరిచేసుకోగలరని చెప్పొచ్చు. ఇది కేవలం ఈశాన్యానికి సంబంధించే కాదు. అన్ని దిక్కులకు అన్ని దశలకి సంబంధించింది అని అర్థం చేసుకోవాలి.

మొన్నామధ్య ఒకాయన (పేరు రాయడం లేదు) నేను జీవితంలో ఎన్నో సాధించాను కానీ వివాహం, సంతానం.. లేవు అని చెప్పారు. పైగా ఈశాన్యంలో ఇల్లుకట్టామన్నారు. 'మీది కన్యా లగ్నమా' అని అడిగితే అవునన్నారు. అంటే వివాహ, సంతాన, విద్య, ధనం కారకుడైన గరుడుడు అతనికి విద్య (అదికూడా ఆటంకాలు) ఇచ్చినా ఉద్యోగం ఇచ్చినా (రావాల్సిన ప్రమోషన్లు లేవు) కూడా (జాతక చక్రంలో గురుడు 60% బాగున్నాడు) వాస్తుపరంగా ఈశాన్యంలో వుంటున్నందున అన్నింటా ఇబ్బందులే వున్నాయి. ఇదికేవలం స్వంత ఇంటికేకాదు సుమా? స్థలలు, అద్దె ఇల్లు అన్నింటికీ ఇది వర్తిస్తుంది.

నీవు ధరించే రత్నం నీకు సరిపడాలి. ఇల్లు వాస్తు పరంగా సరిపోవాలి. అదికాకుండా, పుష్యరాగం పెడితే ధనం, పదవి, వివాహం, సంతానం వస్తుందని ఎవరో చెప్పారు అని పెట్టాము అంటారు కొందరు. నీకు పుష్యరాగం సరిపడనపుడు ఇవి ఏమీ అందవు కదా?

మేషలగ్నం అవుతూ శని దశ నడుస్తూ, నీలం పెడితే జీవితం ఎదుగుదల వుంటుందా? పైగా పశ్చిమ ముఖంలో వుంటే కన్యాలగ్నం అవుతూ, పుష్యరాగం పెట్టి, గురుదశలో ఈ శాన్యంలో వుంటే అతని విద్య, కుటుంబం, పిల్లలు, ఎదుగుదల ధనాదాయం ఎలా వుంటాయి ఆశించినట్లుగా?

ఏలినాటి శని అయితే నీలం, నడిచే దశ గురు అయితే పుష్యరాగం పెట్టడం కూడా చాలా తప్పు. ఎవరైనా సరే గురు, శుక్ర మంచిది అని భావించి ఈ శాన్యం, తూర్పు, ఉత్తరం, పశ్చిమ వాయువ్యం ఎదురు లేని దిశలను కొని, నడిచే దశలకు అనుగుణంగా, రత్నాలు ధరించి మారిస్తే చాలా విధాలుగా నష్టపోయే అవకాశం వుంది. పూర్తిగా జాతకచక్రాన్ని పరిశీలింపజేసుకుని దశ, దిశ, రత్నాన్ని కూడా నిర్ధారింపచేసుకుని ముందుకి వెడితే తప్పనిసరిగా విజయం వరిస్తుంది.


డా॥ ఈడుపుగంటి పద్మజారాణి

ఎమ్మెస్సీ (మాథ్స్), ఎం.ఇడి, ఎం.ఏ (తెలుగు), ఎం.ఏ (సంస్కృతం) ఎం.ఏ (ఆస్ట్రాలజీ - గోల్డ్‌మెడలిస్ట్), పి.జీ. డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్ వాస్తు, ఎం.సి.వై.టి (యోగా), పీ.జీ. డిప్లొమా ఇన్ ప్రొఫెషనల్ కౌన్సెలింగ్, బీ.ఎల్.

జ్యోతిష్య వాస్తు పండితురాలు

శివం రోడ్, హైదరాబాద్. ఫోన్- 8143383814

www.padmajaastro.com


